


## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ను కలిసిన ఎంపీజే ప్రతినిధులు :

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజా కలం)

మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఎంపీజే ప్రతినిధుల బృందం సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ సామాజిక సమస్యలు, శాంతిభద్రతల అంశాలపై చర్చించారు. అలాగే సంస్థ కార్యకలాపాల గురించి వివరించారు. తెలుగు, ఖురాన్ అనువాద ప్రతిని పోలీస్ కమిషనర్కు బహుమతిగా అందజేశారు. షేక్ హుస్సేన్, ఎంపీజే నగర అధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్, డా. సజ్జాద్ పాల్గొన్నారు.




## ఏఐసీసీ, టిపిసిసి పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్..జై సంవిధన్.. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బాలానగర్ సామ్రాట్ హోటల్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీం, తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభరాణి ఆధ్వర్యంలో జై బాపు..జై భీమ్..జై సంవిధన్.. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ టిపిసిసి సభ్యులు, కోఆర్డినేటర్స్, నియోజకవర్గం ఇంచార్జిలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సార్వభౌమత్వ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి నా చిత్త శుద్ధితో, అంకిత భావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... మహాత్మా గాంధీ స్ఫూర్తితో, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్లాలన్నారు. ఇటీవలే బిజెపి పార్టీ మహాత్మా గాంధీ వారసత్వాన్ని, స్వాతంత్ర సమరయోధులను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం చాలా బాధాకరమన్నారు. కుల, మత, ప్రాంత, లింగ, ధనిక, పేద లాంటి ఏ రకమైన బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.

బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. మన రాష్ట్రంలో జిల్లాస్థాయి, మండల స్థాయి, బ్లాక్ స్థాయి, గ్రామస్థాయిలలో జై బాపు..జై భీమ్..జై సంవిధన్.. కార్యకలాపాలు పాదయాత్రలు నిర్వహించాలని డివిజన్ నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉస్మా షాకీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, టిపిసిసి స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం, మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ అసెంబ్లీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి, బ్లాక్ స్థాయి పార్టీ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా నిల్వచేసిన పి.డి.ఎస్ రైస్ షాపుపై టాస్క్ ఫోర్స్ దాడి :

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 24 (ప్రజా కలం)

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అడిషనల్ డీ.సీ.పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు ఎస్సై గోవింద్ ,స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీక్లీ మార్కెట్, సాయి కిరణ్ షాప్ పై రైడ్ చేయడం జరిగింది.ఈ దాడిలో స్వాధీనం చేసుకున్నవి ఈ దిగువ విధముగా గలవు.20 క్వింటాళ్ళు పి.డి.ఎస్ రైస్ దీని విలువ సుమారు గా 1,00,000/-రూపాయలు తదుపరి చర్య నిమిత్తం నిజామాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించనైనది.

## భగత్ సింగ్ నగర్ దోబీ ఘాట్ స్థలంలో పార్కు నిర్మించండి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సర్వే నెంబర్ 148, చింతల్, భగత్ సింగ్ నగర్ నందు దోబి ఘాట్ (మొగుళ్ళకుంట) ఎఫ్ టి ఎల్ & బఫర్ జోన్ ఆక్రమించుకొని ఇటీవల కాలంలో గత సంవత్సరం నవంబర్ నుంచి దాదాపు రెండు వేల గజాల స్థలంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ లీడర్ల



సహకారంతో అమ్మకాలు/ కొనుగోలు & రూముల నిర్మాణంపై గతంలో ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం, కావున అనుమతులు లేని చెరువు ఎఫ్ టిఎల్ /బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి, ఆ ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా జగద్గిరిగుట్ట పైప్ లైన్ నుండి వచ్చే 30 ఫీట్ల నాలాని పునరుద్ధరించి,



## పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది:కోలా రవీందర్




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సోమవారం ప్రజావాణిలో జిహెచ్ఎంసి జంట కమిషనర్లు పర్యావరణాన్ని కాపాడుట విషయంలో జిహెచ్ఎంసి అధికారులు నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు ఇస్తారు. వాటిని నిర్మూలించాలని తయారీ పరిశ్రమలపై హోల్సేల్ దారులపై కఠిన చర్య తీసుకోవాలని సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫంక్షన్ హాల్స్, హోటల్స్ ఆసుపత్రులపై నిఘా ఉండాలని వారాంతపు సంతలలో మైక్ ద్వారా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జలమండలి ఎండిని కలిసి గ్రేటర్ పరిధిలో ఉన్న చెరువుల్లో మట్టి ప్లాస్టిక్ తో నిండి, గిన్నె లా మారి గ్రౌండ్ వాటర్ భూమిలోకి పోకుండా అయింది, నగరం పరిధిలో ఉన్నటువంటి చెరువుల్లో మట్టిని తొలగించి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ, జలమండలి, ఇరిగేషన్ శాఖతో సమన్వయం పరుచుకొని అట్టి మట్టిని తొలగించినట్లైతే మనం గ్రౌండ్ వాటర్ పెంచవచ్చు వివరించారు. బావి తరాలకు ఒక సంవత్సరం వర్షం పడకున్నా మనం బతకగలమని నీటిని ఎద్దడిని ఎదుర్కొనగలమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పర్యవణ, సామాజిక కార్యకర్త కోలా, రవిందర్ ముదిరాజ్, రాములు, అనిల్, పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

అడ్డగూడూర్/మార్చి 24(ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అడ్డగూడూరు మండలం మూడవ మహాసభ పట్టేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శిలు జక్కా దయాకర్ రెడ్డి ఉప్పుల కొమరయ్య హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎన్నికల ముందు




చేసిన వాగ్దానాలన్నిటిని రైతు భరోసా రైతు రుణమాఫీ వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని పెండింగ్ ప్రాజెక్టులకు కావలసిన నిధులు వెంటనే విడుదల చేసి టెండర్లు పిలిచి కాలువలు మరమ్మతులు చేసి వ్యవసాయ రంగానికి సాగునీరు గ్రామాలలో తాగునీరు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.పాల రైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలు సబ్సిడీ రేటు పై ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైతుల పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు లేనియెడల గ్రామాలలో అన్ని వర్గాల రైతులను రాజకీయంగా చైతన్యవంతంగా చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని విజ్ఞప్తి చేశారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహకార దర్శి యానాల దామోదర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య మండల పార్టీ కార్యదర్శి రేకల శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్ చెడిపల్లి రవీందర్ బోనుగ సుదర్శన్ రెడ్డి సోలిపురం నాగిరెడ్డి బొంగు లింగయ్య జక్కుల దుర్గయ్య ఎల్లంల నరేష్ పట్టేటి యాదగిరి తిరుపతి లక్ష్మీనారాయణ గుడిలి యాదయ్య ముక్కాముల మహేష్ గొలుసుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది .అధ్యక్షులుగా భానుగా సుదర్శన్ రెడ్డి ఉపాధ్యక్షులుగా సోలిపురం నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా చెడిపల్లి రవీందర్ సహాయ కార్యదర్శిగా బొంగు లింగయ్య కోశాధికారిగా జక్కుల దుర్గయ్య మరో 9 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మహిళలకు 50% ట్రాక్టర్ ట్రాలీ ఇంప్లిమెంట్స్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు:ఏవో పాండురంగ చారి

అడ్డగూడూరు /మార్చి 24(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ ద్వారా మహిళలకు 50% పర్సెంట్ సబ్సిడీ పై రోటవేటర్స్ 2 హ్యాండ్ స్ప్రేయర్స్ 5 పవర్ స్ప్రేయర్స్ 4 కల్టివేటర్స్,ఎం,బీ ప్లవ్ ఈ పథకానికి భూమి ఉన్న మహిళా రైతులు మాత్రమే అర్హులని ఈనెల 25 నుండి 27 తారీకు వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని మండల ఏవో పాండురంగ చారి అన్నారు.దరఖాస్తు దారులు పట్టా పాస్ పుస్తకం,ఫోటోలు 3,ఆధార్ కార్డు,ట్రాక్టర్ ట్రాలీ ఇంప్లిమెంట్స్ ఆర్ సి అప్లికేషన్ ఫామ్ ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం:సిఐటియు




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఆశాలకు ఫిక్స్ వేతనం ?26,000గా నిర్ణయించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం అనేక వినతులు, నిరసనలు, ధర్నాలు, దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో నేడు 24వ తేదీ చలో మెడికల్ డైరెక్టరేట్ ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టారు. ఈకార్యక్రమాన్ని భగ్నం చేయాలని ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం శనివారం ఉదయం నుంచే ఆశలను సిఐటియు నాయకులను ఎక్కడికక్కడ నిర్బంధించి అక్రమ అరెస్టులకు పాల్పడటం నిర్బంధాలకు గురి చేయటం అప్రజాస్వామిక చర్యలకు పాల్పడటాన్ని సిఐటియు ఖండిస్తున్నదన్నారు. చలో డైరెక్టరేట్ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం ఈరోజు తెల్లవారుజామున బాచుపల్లి మండలంలోని సిఐటియు నాయకులను ఆశా వర్కర్స్ ను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మరియు ఆశా వర్కర్స్ మీనా, నాగమణి లను తెల్లవారుజామున ఆరు గంటలకే ఇండ్ల వద్ద అరెస్టు చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కనీస వేతనం ?26,000 నిర్ణయించే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఆశ వర్కర్స్ ను ఉద్యోగులుగా గుర్తించి, వారికి ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గం యొక్క కనీస వేతనాల అమలులో గత ప్రభుత్వం యొక్క విధానాలకు నేటి ప్రభుత్వ విధానాలకు తేడా లేదని కార్మికులు, ఉద్యోగులు స్కీమ్ వర్కర్స్ పరిస్థితి పెనం మీద నుంచి పోయిలో పడిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్స్ వారి యొక్క డిమాండ్స్ సాధన కొరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతున్నా ప్రభుత్వం నిర్బందానికి గురి చేస్తూ నిరంకుశ పోకడలు పోతున్నదని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆశాల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరారు. అలా చేయని పక్షంలో ఆశలందరిని ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వం మెడలో వంచేదాని కోసం సిఐటియు కృషి చేస్తుందని హెచ్చరించారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజుకు రూ. 60,000/-, జి. లక్ష్మమ్మ కు రూ. 35,000/-ల చెక్కులు అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# పంటనష్ట పోయిన రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం ఇచ్చిన ప్రభుత్వ విప్

ఎండపల్లి, ధర్మపురి మార్చి 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లాలో ఇటీవల కురిసిన వడగళ్ల వాన కారణంగా పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం తరఫున ఆదుకునే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగళ్ల వానకు జగిత్యాల జిల్లాలో పలు మండలాల్లో మొత్తం 3376 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని సుమారు 2138 మంది రైతులు నష్టపోవడం జరిగిందని ధర్మపురి నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని ధర్మపురి బుగ్గారం ఎండపల్లి వెల్గటూర్ గొల్లపెల్లి పెగడపల్లి మండలాలకు చెందిన సుమారు 2వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని జిల్లా కలెక్టర్ గారి ద్వారా వచ్చిన పంటనష్ట నివేదిక ను కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అందించడం జరిగిందని దీనిపైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి వారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని దానిపైన వారు కూడా సానుకూలంగా స్పందించారని ఇట్టి అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,అదే విధంగా 2 లక్షల రూపాయల మేర ఇంకా రుణమాఫీ కాని వారికి కూడా త్వరలోనే రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# తుర్కపల్లిలో రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**శామీర్ పేట, మార్చి 24 ( ప్రజా కలం ప్రతినిధి) :**

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలం తుర్కపల్లి కి చెందిన సాదుల్లా(27) జీ నవ్వేల్లిలో రాపిడోగా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం కొల్తూరు వైపు నుంచి తుర్కపల్లికి వస్తుండగా మార్గమధ్యంలోని భారత్ బయో టెక్ సమీపంలో ఆర్కే ట్రావెల్స్ కి చెందిన టిఎస్ 08యుజె 6299 నెంబర్ బస్సు అతివేగంగా వస్తు భారత్ బయోటెక్ సమీపంలోకి రాగానే షాదుల్లా ప్రయాణం చేస్తున్న టిఎస్ 08జెఎ8085 నెంబర్ గల యాక్టివాను ఢీ కొట్టింది. దీంతో షాదుల్లా తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు జీనోమ్ వ్యాలీ పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# నాగోల్ ఘనంగా ఎమ్మెస్ క్రికెట్ అకాడమీ ప్రారంభం

నాగోల్, మార్చి 24(ప్రజా కలం):

నాగోల్ డివిజన్ పరిధిలో సాయి సుప్రభాత్ కాలనీ వసంత విహార్ ఫంక్షన్ హాల్ సమీపంలో యజమానులు శ్రీధర్ రెడ్డి, మురళి కుమార్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎమ్మెస్ క్రికెట్ అకాడమీ ని ఎచ్ సిఏ సెక్రటరీ విజయానంద్, ఫిట్నెస్ ట్రైనర్ రమాకాంత్, నాగోల్ సిఐ సూర్య నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మా నసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులకు సమర్థవంతమైన శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకర మని తెలిపారు. వారిలోనే ప్రతిభ ను వెలికి తీసేందుకు ఈ అకాడమీలు సరైన వేదిక అని అన్నారు. ఇక్కడి నుంచి మంచి క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కృష్ణ అఫ్జల్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## పేద విద్యార్థులకు సైకిల్ల పంపిణి : దరువు అంజన్న




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు, ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ...

స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు, చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయమన్నారు, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందన్నారు, ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ...ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామన్నారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలన్నారు,

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ... ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు. అమెరికాలో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు, విద్యలో ముందంజలో రాణిస్తున్న రాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత పాల్గొన్నారు.

# ఈ నెల 26న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా...

## - ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ

ఎల్లారెడ్డి మార్చి 24 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీవీస్ కేసి, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 26న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో జూనియర్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపిక జరుగుతుందన్నారు. కెమిస్ట్రీని ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా చదివి 2021, 2022, 2023, 2024 లలో బీఎస్సీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. ప్రస్తుతం బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులు కూడా హాజరు కావచ్చన్నారు. అర్హత గల విద్యార్థులు ఈనెల 26న ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఎల్లారెడ్డి ప్రాంత సైన్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బండి సంజయ్ పై ఓయూ పీఎస్ లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ వి

మల్కాజిగిరి,మార్చ్24(ప్రజా కలం ప్రతి నిధి)

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి సంజయ్ పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో పిర్యాదు చేసారు.మతిస్థిమితం తప్పి కేసీఆర్ పైన ఆరోపణలు చేశారని బండి సంజయ్ పై బిఆర్ఎస్ వి విద్యార్థులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ వి నేతలు మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో బిజెపి ఉ




ందని నిజానిజాలు ఎంక్వయిరీ చేసి తెలంగాణ ప్రజలకు తేల్చి చెప్పాలి లేదా కేంద్ర మంత్రి బండి సంజయ్ కేసిఆర్ కి క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు.తప్పుడు ఆరోపణలు చేస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ ని క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేసి పార్టీ నుండి తొలగించాల్సిందిగా ప్రధానమంత్రి మోదీని డిమాండ్ చేశారు.పార్లమెంట్ సెక్రటేరియట్ కార్యాలయం బండి సంజయ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా స్పీకర్ కార్యాలయాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్.బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య. కాటం శివ కొంపల్లి నరేష్, శీను నాయక్,కోదాటి నాగేంద్రరావు,బల్లెం అవినాష్, సాయి గౌడ్,సంజు,దినేష్ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా బచ్ పన్ స్కూల్ 9వ వార్షికోత్సవం

హయత్ నగర్, మార్చి24(ప్రజా కలం):

హయత్ నగర్ లోని బచ్ పన్ పాఠశాల 9 వ వార్షికోత్సవం ను సామ శ్రీనివాస రెడ్డి కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో అన్ని తరగుతల విద్యార్థులు ఆట పాటలతో అలరించడం జరిగింది. రైతు వేషధారణలో రైతు యొక్క విలువలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు . దేశానికి వెన్నుముక రైతు అని తెలియజేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కొమిరెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో డైరెక్టర్ కొమిరెల్లి సంధ్యా రాణి , కౌన్సిలర్ ఆవుల అనురాధ దేవి ,శ్వేతా మరియు ఉపాద్యాయులు పాల్గొన్నారు .




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 24.

రాయపోల్ మండల కేంద్రంలోని బొడ్డు భాస్కర్, గుని ఎల్లం మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతి చెందిన బొడ్డు భాస్కర్ కుటుంబానికి 50 కిలోల బియ్యం గూని ఎల్లం కుటుంబానికి 50 కిలోల బియ్యం రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్, సత్తుగారి కిష్టారెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెఱుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గూని ఎల్లం, బొడ్డు భాస్కర్ అతి చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమని, వారు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన వారికి చిన్న పిల్లలు ఉండడంతో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, పాపని నరేష్, మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, నాయకులు నవీన్, మాసాన్ పల్లి కనకయ్య, మాసాన్ పల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన దేవాలయాలకు పెద్దపీట వేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ది

## మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం: 24 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం శ్రీ గిరిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతి ఏటా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలకు భక్తులు ఆయా ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకుం టారు.

మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి మెదక్ ఏం ఎల్ సి డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో ఒకే రేఖపైన వెలసిన మూడు దేవాలయాలు అయినా యాదగిరి, నాచాగిరి, శ్రీగిరి క్షేత్రాలని అందులోనే భాగంగా నేడు శ్రీగిరి పల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఎంతో మహిమగల దేవాలయం అని, ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణమహోత్వవం నిర్వహించడం సంతోశకరమైన విషయం అని,

తెలంగాణ వచ్చాక తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలయాల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేశారాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పొట్ట యాదగిరి, రాజేశం, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు



## ఇబ్రహీంపట్నంలో ప్రైవేట్ పాఠశాల లో అడ్మిషన్ల దందా
### ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్

ఇబ్రహీంపట్నం, మార్చి 24(ప్రజా కలం):

అకాడమిక్ పూర్తి కాకుండానే ఉపాధ్యాయులకు టార్గెట్స్ కేటాయించి ఇంటి– ఇంటి అడ్మిషన్ క్యాంపయిన్ నిర్వహిస్తున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి అకాడమిక్ ప్రారంభం కాకముందే స్పెషల్ ఆఫర్ పేరుతో బ్యానర్లు, కరపత్రాలు హడావిడి చేస్తున్నటువంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తరంగ్ మాట్లాడుతూ..టీచర్స్ ని సేల్స్ ఎంప్లాయిస్ గా మార్చిన స్కూల్స్ లో ఎక్కువ అడ్మిషన్స్ ఎవరు తీసుకువస్తే వారే స్కూల్ హెడ్ మాస్టర్ గా నియమిస్తామని హామీలు అడ్మిషన్స్ కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్న కార్పొరేట్ స్కూల్స్ సినిమా టికెట్స్ మాదిరిగా ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలలు ముందస్తుగా అడ్మిషన్స్ తీసుకుంటున్నటువంటి స్కూల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలని వారు అన్నారు. అలాగే కమిషన్ బ్రోకర్లతో అడ్మిషన్ నిర్వహిస్తున్నటువంటి స్కూల్స్ పై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## మౌలిక వసతులు కల్పించాలి
### కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ వినతి



మల్కాజిగిరి,మార్చ్24,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ లో మౌలిక వసతులు కల్పించాలని ఉప కమిషనర్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ రాజు సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ మరియు స్థానిక బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేసు కుక్కల దాడిలో 18 గొర్రెల మృతి...
### - వెల్లుట్ల పేటలో వెలుగు చూసిన ఘటన

ఎల్లారెడ్డి మార్చ్ 24 ప్రజా కలం ప్రతినిధి : అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన గొర్రెలపై రేసు కుక్కలు మూకుమ్మడిగా ఒకేసారి దాడి చేయడంతో 18 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్థులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.





ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామానికి చెందిన కొరివి నారాయణ సోమవారం ఉదయం తన గొర్రెల మందను తీసుకొని గ్రామ శివారులో మేతకు వెళ్లాడు. కొట్టాల కర్రే సాయన్నకు చెందిన బావి కట్టు కాలువ వద్ద మేతమేస్తున్న గొర్రెలపై సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి గుంపుగా వచ్చి మీద పడిన రేసుకుక్కలు దొరికిన గొర్రెలను దొరికినట్లుగా కొరికి చంపి తినేసి మిగతా శరీర భాగాలను ఎక్కడపడితే అక్కడ పడేసి తిరిగి అడవిలోకి వెళ్లిపోయాయి. ఈ దాడిలో మృతి చెందిన 18 గొర్రెల విలువ సుమారు రెండు లక్షల పైగా ఉంటుందని బాధితుడు తెలిపాడు. తనకు అధికారులు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన కోరారు.




## ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 24.

ఆశావర్కర్ల సమస్యలపై చలో హైదరాబాద్ వెళుతుంటే రాయపోల్ మండలం పరిధిలోని ఆశా వర్కర్లను ఉదయం 6 గంటల నుండి అక్రమంగా అరెస్టు చేశారని ఆశా వర్కర్ల సంఘం మండల నాయకురాలు సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఆశా వర్కర్ల అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నవిత, నాగమణి, రజిత, భాగ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ తరుణ్ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ గా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

బాలాపూర్, మర్చి 24,(ప్రజా కలం)

ఏఐసీసీ తరుణ్ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ గా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ని నియమించారు.నాపై నమ్మకం ఉంచి నన్ను నమ్మి ఏఐసీసీ తరుణ్ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పజెప్పిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఏఐసిసి విచారి విభాగ్ చైర్పర్సన్ ఎంపి గిరిజ వ్యాస్ కి బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి మీ అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను సమన్వయం చేసుకొని నా మీద మీరు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.నాకు ఈ అవకాశం కల్పించిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## బక్కని రవి మాదిగ ని సన్మానించిన కల్వకోలు గ్రామస్తులు బక్కని రవి మాదిగ కుటుంబ సభ్యులు
### మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం

మహేశ్వరం, మర్చి 24, (ప్రజా కలం)

మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో ఎమ్మార్పీ ఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ తన సొంత గ్రామమైన



కల్వకోలు గ్రామంలో పద్మశ్రీ గ్రహీత వర్గీకరణ సాధించిన వీరుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాది నాయకత్వంలో 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ధర్నాలు దీక్షలు రోడ్ల దిగ్బంధం అనేక బహిరంగ సభలు, ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యచరణ చేస్తూ అనేకమంది మాదిగ యువకిశోర్లు మాదిగ మహిళలు ప్రాణ త్యాగాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తన సొంత గ్రామమైన కల్వకోలు గ్రామంలో తన బక్కని కుటుంబ సభ్యులు కుల పెద్దలు ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు అందరు కలిసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బక్కని రవీందర్,బక్కని అశోక్,బక్కని రాజు, సిద్ధులు,అచ్చి సుమన్, శ్రీశైలం, నాగేందర్, బన్నీ,అరవింద్, చిన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ ను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి
### కాంగ్రెస్ పార్టీకి న్యాయవాద వృత్తికి తీరని లోటు
### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, మర్చి 24, (ప్రజా కలం)

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, న్యాయవాది ఇజ్రాయిల్ ను అతికిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన మృతికి కేఎల్ఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉదయం వాకింగ్ కు వెళ్తున్న సమయంలో దుండగులు కత్తితో దాడి చేసి చంపటం దారుణమన్నారు. ఇజ్రాయిల్ పై దాడి చేసి హత్య చేసిన నిందితులను వారి వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పార్టీ సీనియర్ నాయకులు హత్యకు గురి కావటం కాంగ్రెస్ కు తీరని లోటని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని కోరారు. ఇజ్రాయిల్ కుటుంబానికి ఎల్లవేళ్లలా అండగా ఉంటానని కిచ్చెన్న హామీ ఇచ్చారు.



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 24(ప్రజా కలం): రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహ్మద్ బురాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ సలాం ఆజాద్ చీదేడు మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి గుడ్డిమల్ల చంద్రయ్య మార సురేష్ ఎన్నిదుల సురేష్ మహ్మద్ ఇమ్రాన్ అజీమ్ గఫార్ ఇర్ఫాన్ పాండాల శ్రీనివాస్ దూసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్పూర్తి తో యువత ముందుకు రావాలి
### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్




ఇబ్రహీంపట్నం, మార్చి 24(ప్రజా కలం):

భగత్ సింగ్ స్పూర్తితో యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాత్రి సీపీఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో సాగర్ రహదారిపై కాగడాల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులో పోరాడి ప్రాణాలర్పించిన విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజు గురు సుగుదేవులని కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని బెదిరించిన ధీరులు వారు అన్నారు. దేశానికి స్వాతంత్రం స్వేచ్ఛ కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంబానికి అర్పించిన వీర కిశోరాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయికగా నిలిచిపోతారని తెలిపారు. నేటితరం యువకులు భగత్ సింగ్ రాజు గురు సుకుదేవులను ఆదర్శంగా తీసుకోవాలని వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు మద్యానికి దూరంగా ఉండాలి ఆన్లైన్ బెట్టింగ్ లకు ఆకర్షణ కావొద్దని అన్నారు. నేటి పాలకులు భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించడానికి ఎందుకు జడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బిజెపి అసెంబ్లీ లో భగత్ సింగ్ అంబేద్కర్ ఫోటోలను తీసేసి బ్రిటిష్ వాళ్లకు ఊడిగం చేసిన సవర్కర్ ఫోటోలు పెట్టడం దుర్మార్గమన్నారు. జాతీయ ఉద్యమ స్పూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటమే వీరులకిచ్చే నిజమైన నివాళు లని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు చాతళ్ళ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్, మండల కమిటీ సభ్యులు తులసిగారి నరసింహ, ఆనంద్, ప్రభుదాస్, పురుషోత్తం, శంకర్, విగ్నేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవేందర్, దశరథ, నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, వినయ్,సాయి కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చడమే ఇఫ్తార్ ప్రాముఖ్యత
### పార్టీలకు అతీతంగా పాల్గొన్న నాయకులు



కంటోన్మెంట్ : మార్చ్ 24 ప్రజా కలం ప్రతినిధి రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి షేర్ గల్లి ఫాతిమా మసీదు సమీపంలో ఆల్తాఫ్ రాజా టిమ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు హాజరయ్యారు.

పళ్ళు ఫలాలతో ఉపవాస దీక్షను విరమింపజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం నేపథ్యంలో ముస్లింలు నెల రోజులపాటు ఉపవాసాలు పాటించడం గొప్ప విషయం అని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాసాలు చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో నేతలు పాల్గొని ఉపవాసం పూర్తి చేసిన వారికి పండ్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇజాజు, మిరాజ్, షరీఫ్,బుర్రి యాదగిరి, ఇలియాజ్ బెగ్,నదీమ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండగులు యాదగిరి, రాజేందర్, అస్లాం,మల్లికార్జున యాదవ్, అంజద్, అశోక్,చందు యాదవ్, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం మార్చ్ 24 (ప్రజా కలం)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్ సూచించారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,యువతకు




స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ పథకం కింద ప్రభుత్వం గత 17 నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు.కేటగిరి -1 కింద రూ. లక్ష వరకు రుణం అందించి 80% రాయితీ ఇస్తుందని,క్యాటగిరి -2 కింద రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70% రాయితీ కల్పిస్తుందని,కేటగిరి-3 కింద రూ. 2 నుండి రూ. 3 లక్షల వరకు రుణాలను అందజేసి 60% రాయితీ ఇవ్వనుందని తెలిపారు.రుణాలు పొందిన యువత స్వయం ఉపాధి పొందేందుకు ఆస్కారం ఉంటుందని చెప్పారు.ప్రభుత్వం ఇప్పటికే స్వయం ఉపాధి పొందేందుకు గాను మార్గదర్శకాలను విడుదల చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకాన్ని ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ యువత అర్హులైన వారందరూ వచ్చే నెల ఏప్రిల్ 5వ తారీకు లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాధి పొంది,ఆర్థికంగా బలపడాలని కోరారు.

# ఎల్ ఓ సి అందజేత

కూకట్ పల్లి, మార్చి 24, ప్రజా కలం, ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న కోడిరెక్కల రామారావు (45) కిడ్నీ సమస్యతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది.



ఆయన భార్య రత్నకుమారి కూకట్ పల్లి లోని జీవీఆర్ కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయడం జరిగింది. వారికి 2,50,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది. ఆ ఎల్ ఓ సి లెటర్ ను బండి రమేష్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) చేతుల మీదుగా రామారావు భార్య రత్నకుమారి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రత్నకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, శివ చౌదరి, బొట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో నేర నియంత్రణ సాధ్యం- డీసీపీరష్మీ పెరుమాళ్

కంటోన్మెంట్: మార్చ్ 24 ప్రజా కలం ప్రతినిధి

సికింద్రాబాద్.. బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో శాంతిభద్రతలతో పాటు నేర నియంత్రణకు అందరి సహకారం అవసరమని ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్ తెలిపారు.



బోయిన్పల్లి మార్కెట్ శిక్షణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డిసిపి రశ్మి పెరుమాళ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు,మార్కెట్ సెక్రటరీ వెంకన్న తో పాటు మార్కెట్ వ్యాపారస్తులు, హమాలీలు పాల్గొన్నారు.ఇటీవల గంజాయి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మార్కెట్ పరిసర ప్రాంతాలలో గంజాయి సేవించడం, అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నేరాల నియంత్రణకు మార్కెట్లోని వ్యాపారస్తులు హమాలీల నుండి సహకారం ఉండాలని అన్నారు.మార్కెట్ పరిసర ప్రాంతంలో ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తే నేరాలను నియంత్రించవచ్చని, ఉత్తర మండల పరిధిలోకి వచ్చే తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్ యార్డు ఉంటుందని, సైబరాబాద్ కమిషనరేట్ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్య నగర్ ప్రాంతం ఉంటుందని రెండు పోలీస్ స్టేషన్ల మధ్య సమన్వయం ఉంటే నేరాలు తగ్గే అవకాశం ఉందని అన్నారు. మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలలో 50 శాతం సీసీ కెమెరాలు మాత్రమే పనిచేస్తున్నాయని మిగిలిన సీసీ కెమెరాలను కూడా అమరిస్తే నిఘా పర్యవేక్షణ ఉంటుందని డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు.





# మీర్పేట్ లో ఇంటి టాక్స్ తగ్గించే వరకు రిలే నిరాహార దీక్ష

## - జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్
## - మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు వినతి పత్రం అందజేసిన
## - మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్

**బాలాపూర్, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో మీర్పేట్ కార్పొరేషన్ లో ఇంటి పన్నుల పైన గతంలో మున్సిపల్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కి,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కి బిజెపి పార్టీ తరఫున టాక్స్ తగ్గించాలని లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఈరోజు మీర్పేట్ కార్పొరేషన్ కనకదుర్గ కన్వెన్షన్ హాల్లో బిజెపి మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొవడం జరిగింది. ఈ విషయంపై తేది 27-03 -2025 గురువారం రోజున మీర్పేట్ మున్సిపల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష చేయుటకు బిజెపి పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి మీర్పేట్ కార్పొరేషన్ లో ఉండే అన్ని కాలనీల అసోసియేషన్ సభ్యులు, ప్రజలందరూ ఈ రిలే నిరాహార దీక్షలో పాలుపంచుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మీర్ పెట్ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పెంద్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు మోడల బాలకృష్ణ,ఏ బీమ్ రాజ్, కీసర కృష్ణారెడ్డి, గౌరీ శంకర్, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, కిషోర్, ప్రవీణ్ అమర్నాథ్ రెడ్డి, గాజుల మధు, లతాశ్రీ, రజిని,కాసోజు అర్పిత,గడ్డం జగన్,జెడి కుమార్,నాగరాజు,శ్యాంసుందర్ తిరుపతి రెడ్డి,సత్తయ్య, విక్కి సాగర్, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున్, రవి, రఘు వెంకటేష్,కృష్ణ,గోలీ శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,రంగారెడ్డి, సుధాకర్ కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్,సిద్ధాల శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, ప్రమోద్,కార్తీక్ సాగర్,మనీష్, కోట్ల గోపాల్, సంపట్ల అనిల్ అశోక్,అనిల్ బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి నిర్వహించిన పి వై ఎల్ బాలాపూర్ మండల కమిటీ

బాలాపూర్, మర్చి 24, (ప్రజా కలం)

పి వై ఎల్ బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి



సందర్భంగా ఫోటోకు నివాళులర్పిస్తూ ప్రియమైన మిత్రులారా, ఈ రోజు మనం నిజమైన లెజెండ్ భగత్ సింగ్ జీవితాన్ని త్యాగాన్ని స్మరించుకోవడానికి సమావేశమయ్యామని ఆయన పేరు ధైర్యం, దేశభక్తి మరియు నిస్వార్థతకు పర్యాయపదం భగత్ సింగ్ చిన్నప్పటి నుండే బ్రిటిష్ పాలకులు తన తోటి దేశస్థులకు చేసిన అన్యాయాలను చూసి తీవ్రంగా కదిలిపోయాడు నేటి యువకులు అమెరికా సామ్రాజ్య కులమత మతోన్మాదానికి వ్యతిరేకంగా యువకులు పోరాడాలని అన్నారు. బాలాపూర్ మండల నాయకులు కొల్లూర్ భీమేష్ , కారమోల రాకేష్, కొల్లూర్ శంకర్,రాంప్రసాద్, కాశీనాథ్ ,సాయికుమార్, ఆకాష్, ఇతర తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు సరికావు

## సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

మెదక్ మర్చి 24(ప్రజాకలం ప్రతినిధి)ఆశ వర్కర్స్ కు బడ్జెట్ లో ఫిక్స్ వేతనం రూ 18,000/ కేటాయించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఛలో కమిషనరేట్ వెళ్తుండగా అక్రమంగా అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తాగదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మండిపడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఫిక్సుడు వేతనం రూపాయలు 18,000 / బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ 50 లక్షలు వర్తింపచేయాలని,అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని ,పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని, పిఎఫ్ - ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,పండగ సెలవులు, వారాంతపు సెలవులకు సర్క్యులర్లు ఇవ్వాలని , ఆశలకు పనిభారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.ఆయనతో పాటు నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో కామారెడ్డి, బోధన్, నిజామాబాద్, మెదక్ ఆశలు వర్కర్లు అరెస్టు అయ్యారని వారు తెలిపారు.



# పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాల బిల్డింగ్ నిర్మాణాలను పూర్తి చేయాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేసిన
## చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం బాలాపూర్ మండల కన్వీనర్ మారబోయిన నరేందర్ -కో కన్వీనర్ కొల్లూర్ భీమేష్




బాలాపూర్, మర్చి 24,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట లోని ప్రభుత్వ పాఠశాల,లెనిన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్ బిల్డింగులు మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉంటున్నాయని స్థానిక అధికారులు నిర్లక్ష్యం వల్ల కొంతమంది విద్యార్థులకు అడ్మిషన్లు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సందర్భంగా నిర్మాణం పూర్తవుతే అధిక సంఖ్యలో అడ్మిషన్లు అయ్యే అవకాశాలు ఉంటాయి కాబట్టి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి వినతి కోరడంతో విషయం తెలుసుకొని సానుకూల స్పందన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం బాలాపూర్ మండల కన్వీనర్ మారబోయిన నరేందర్, కో కన్వీనర్ కొల్లూర్ భీమేష్,ఎంవి ఫౌండేషన్ ముకుందం తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో కూర గాయల మార్కెట్ ఏర్పాటుకు శంకుస్థాపన

## ఏర్పాట్లను పరిశీలించిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం,మార్చి 24(ప్రజా కలం)

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వ్యవసాయ సహకార సంఘంనికి చెందిన స్థలంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రైతుల కోసం కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం ఈ నెల 28 న శంకుస్థాపన కార్యక్రమం ఉన్నందున. ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం నోముల గ్రామంలో ఉన్న సహకార సంఘం స్థలాన్ని పరిశీలించారు. మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి డైరెక్టర్ జెనిగే వెంకటేష్ యాదవ్ చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసం ఆరుట్ల గ్రామంలో ఉన్న సహకార సంఘం స్థలంలో ఈ నెల 28 న కూరగాయల మార్కెట్ షెడ్ల ఏర్పాటు శంఖు స్థాపన ఉంటుందని ఈ కార్య క్రమనికి ముఖ్య అతిథిలుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శంఖు స్థాపన భూమి పూజ చేస్తారని ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో రావలసిందిగా వారు కోరారు.

ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వివిధ మండలాల సహకార సంఘం చైర్మన్లు మంచాల సహకార సంఘం పాలక మండలి సభ్యులు హాజరు అవుతారని తెలిపారు.కావున మంచాల మండలంలోని రైతులు వివిధ పార్టీల నాయకులు హాజరై శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం చేయలి అన్నారు .ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ సీనియర్ నాయకుడ మాధగోని జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.